క్లుప్తంగా

పెన్షన్‌కు మళ్లీ దరఖాస్తు చేయొద్దు

పటాన్‌చెరు: ప్రస్తుతం పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు కొత్తగా దరఖాస్తులు చేయాల్సిన అవసరంలేదని అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమీన్‌పూర్ పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజాపాలనకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. వార్డుల వారీగా ఏర్పాటైన కేంద్రాల్లో నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రజాపాలన నిరంతర ప్రక్రియగా ఉంటుందని, లబ్ధిదారులు ఆందోళనకు గురికావొద్దన్నారు. ఇప్పటివరకు పెన్షన్ రానివారు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు ఎప్పుడైనా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు.

జోరుగా మట్టి తరలింపు

జిన్నారం(పటాన్‌చెరు): మండలం పరిధిలోని మాదారం నుంచి కొడకంచి మీదుగా శివానగర్‌కు రాత్రి సమయంలో జోరుగా మట్టిని తరలిస్తున్నారు. కొడకంచికి చెందిన ఓ ప్రజాప్రతినిధి, బీఆర్ఎస్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో మట్టి వ్యాపారం వారం రోజుల నుంచి జోరుగా జరుగుతోందని, అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భారీ టిప్పర్లు గ్రామం నుంచి వెళ్తుండంతో నిద్ర పట్టడంలేదని, ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలింపునకు కారణమవుతున్నవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి



ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జహీరాబాద్ టౌన్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, కాస్మొటిక్ చార్జీల విడుదలకు కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఎమ్మెల్యే మాణిక్‌రావును కోరారు. ఈ మేరకు గురువారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ డివిజన్ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.7.792 కోట్లు ఉన్నాయన్నారు. స్కాలర్‌షిప్ అందకపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులకు గురతున్నారన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు రాఘవేంద్ర, అరుణ్‌కుమార్, సాయి, సునీల్ ఉన్నారు.

సగరుల సంక్షేమానికి కృషి

నారాయణఖేడ్: సగరుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర సగరుల సంఘం ఉపాధ్యక్షుడు వేముల వెంకట్ అన్నారు. ఖేడ్‌లో గురువారం నిర్వహించిన సగరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సగరులను బీసీ(ఏ)లో చేర్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సగరులు సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మురళి, సంఘం బాధ్యులు నర్వ పండరి, శ్రీనివాససగర పాల్గొన్నారు.

పత్తి రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు

నారాయణఖేడ్: పత్తి రైతులకు ఇబ్బందులు కలిగించకుండా సీసీఐ కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉండేవిధంగా చూడాలని సీపీఎం ఏరియా కార్యదర్శి అతిమేల మాణిక్ గురువారొ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాగల్‌గిద్ద మండల పరిధిలోని పూసల్‌పాడ్‌లో ఉన్న పత్తి కొనుగోలు కేంద్రంలో మూడు రోజులుగా కొనుగోళ్లను నిలిపివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కాటన్ మిల్లులకు సీసీఐ అధికారులు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగొద్దు

సంగారెడ్డి అర్బన్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు తప్పవని పట్టణ సీఐ శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి పట్టణ కేంద్రంలో గురువారం నాలుగు బృందాలతో వివిధ ప్రాంతాల్లో నలుగురు వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతూ ఉండడంతో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశంలో మద్యం తాగితే కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

జహీరాబాద్ టౌన్: వీరశైవ లింగాయత్, లింగ బలిజ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నికల పట్ల జహీరాబాద్ నాయకులు శంకర్ పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా పట్లోల సంగమేశ్వర్, గౌరవ అధ్యక్షుడిగా వెన్న ఈశ్వరప్ప, ప్రధాన కార్యదర్శిగా దినేష్ పాటిల్, కోశాధికారిగా కల్లపల్లి రాచప్పలు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు, లింగాయత్‌ల సంక్షేమానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని శంకర్‌పాటిల్ ఆశాభావం వ్యక్తం చేశారు.



నారాయణఖేడ్ సంజీవన్‌రావుపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పటాన్‌చెరు: ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



కోహీర్: కొత్తూరు(డి) గ్రామంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్

పారదర్శకంగా 'ప్రజాపాలన'

జిల్లావ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు గురువారం ప్రారంభించారు. నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి, మాణిక్‌రావు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని గురుజువాడ, రాజనెల్లి, చింతల్ ఘాట్, కొత్తూరు(డి) గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఝరాసంగం: సిద్దాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



పటాన్‌చెరు: ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పీజేఆర్ సేవలు చిరస్మరణీయం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: కార్మిక రంగానికి పి.జనార్దన్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి, కార్మిక నాయకులు దివంగత జనార్దన్‌రెడ్డి వర్ధంతి పాశమైలారం గ్రామ పరిధిలోని కిర్బి పరిశ్రమ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీజేఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, పరిశ్రమ ఎండీ పిలిప్పోస్, వైస్ ప్రెసిడెంట్ రాజమహేందర్, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి యాదగిరియాదవ్, జిల్లా అధ్యక్షుడు శివశంకరరావు, పాశమైలారం సర్పంచ్ కృష్ణ, కార్మిక విభాగం నాయకులు మాధవరావు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.



పీజేఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

నేటి నుంచి హజ్రత్ దర్గా ఉత్సవాలు

కోహీర్(జహీరాబాద్): ఈ నెల 29వ తేదీ నుంచి 31వరకు హజ్రత్ సయ్యద్ మౌలానా మోహిజొద్దీన్ 765వ జాతర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజున హజ్రత్ గౌరవార్థం సర్కారీ సందల్ నిర్వహిస్తారు. రెండో రోజు హీరమన్ సందల్ నిర్వహిస్తారు. రాత్రి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయనున్నారు. రాత్రి 10 గంటలకు కవ్వాలి నిర్వహిస్తారు. మూడో రోజు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు కుస్తీపోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



కోహీర్‌లోని హజ్రత్ దర్గా

'ప్రజాపాలన'కు దరఖాస్తుల వెల్లువ



జిన్నారం: బొల్లారంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న చైర్‌పర్సన్ రోజారాణి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్‌లో గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు సరిత, పావని, లచ్చిరాంనాయక్, బాలాజీ, తెల్లాపూర్ సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఏఈ సంజయ్ పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ పరిధిలో...

రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్‌లోని వార్డ్ కార్యాలయాల్లో కార్పొరేటర్లు పుష్ప, సింధురెడ్డి ప్రజాపాలన కేంద్రాలను ప్రారంభించారు. స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ, వైస్‌చైర్మన్ చింతా గోపాల్ కలిసి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇంజనీర్ రాజేశ్, మేనేజర్ కిషోర్, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, చౌదరిప్రకాష్, పరంజ్యోతి, టీపీఓ భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. అండూర్ గ్రామంలో తహశీల్దార్ రవి కుమార్ ఆధ్వర్యంలో దరఖాస్తులను స్వీకరించారు. గడ్డపోతారం గ్రామంలో డీఎల్‌పీఓ, ఎంపీడీఓ రాములు, ఎంపీపీ రవీందర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి, కమిషనర్ సంగారెడ్డి, వైస్‌చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి దరఖాస్తులను స్వీకరించారు. అదేవిధంగా గుమ్మడిదలలో ఎంపీపీ ప్రవీన, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీడీఓ చంద్రశేఖర్ అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.

పటాన్‌చెరు: అమీన్‌పూర్ పట్టణంలోని ఆయా వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కొండాపూర్(సంగారెడ్డి): ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం గిర్మాపూర్, గారకుర్తి, చెర్ల గోపులారం, మల్లెపల్లి తదితర గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మనోజ్‌రెడ్డి ఎంపీడీఓ మధులత తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి మండలంలోని కొత్లాపూర్, నాగపూర్ గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సందీప్‌రెడ్డి, ఉప తహసీల్దార్ విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శి రవీందర్‌గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

కంగ్టి(నారాయణఖేడ్): ప్రజాపాలనలో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. గురువారం దామర్‌గిద్దా, బాన్సువాడ, గాంధీనగర్, సాధుతండాలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఏఓ ప్రవీణ్‌చారీ, ఏఈఓ సంధ్యారాణి, డీటీ జుబేర్‌అహ్మద్, ఏఈ విద్యుత్ శోభారాణి, ఏపీఓ నర్సింహులు పాల్గొన్నారు.

కంది(సంగారెడ్డి): మండలంలోని ఎద్దుమైలారం, చిమ్నాపూర్, జుల్కల్, తోపుగొండ గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీఓ మహేందర్‌రెడ్డి, ట్రాన్స్ కో ఏఈ ప్రకాష్ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మనూరు(నారాయణఖేడ్): మనూరు, నాగల్‌గిద్ద మండలాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీడీఓ షాజిలోద్దిన్, తహశీల్దార్ మల్లేశ్‌కుమార్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జహీరాబాద్: మొగుడంపల్లి మండలంలోని జాడీ మల్కాపూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రియాంక ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండ్‌రెడ్డి, మక్సూద్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపీపీ గిరిధర్‌రెడ్డి చిరాగ్‌పల్లిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకారెడ్డి, ఎంపీడీఓ సుమతి, సర్పంచ్ నర్సింహారెడ్డి, ప్రత్యేక అధికారి వసంతకుమారి పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. ఝరాసంగంతో పాటు సిద్దాపూర్, కుప్పానగర్, కక్కర్‌వాడ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ దేవదాసు, ప్రత్యేకాధికారులు భిక్షపతి, ఎంపీడీఓ సుజాత, తహసీల్దార్ సంజీవరావు, ప్రజాప్రతినిధులు జగదీశ్వర్, మోహన్‌రెడ్డి, లక్ష్మిబాయి, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రాపురం: దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



సదాశివపేట పట్టణంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జయమ్మ



కొండాపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ మనోజ్‌రెడ్డి



కందిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కక్కర్‌వాడలో దరఖాస్తులను తీసుకుంటున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



జహీరాబాద్: దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీపీ గిరిధర్‌రెడ్డి



కొత్లాపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్, ప్రజాప్రతినిధులు

నేడు రామమందిరం అక్షింతల యాత్ర

సంగారెడ్డి టౌన్: అయోధ్య రామమందిరం అక్షింతల యాత్రను శుక్రవారం సంగారెడ్డిలోని రామాలయం నుంచి పోతిరెడ్డిపల్లి బైపాస్ రహదారిలోని హనుమాన్ దేవాలయం వరకు నిర్వహించనున్నట్లు ధర్మప్రసాద్ రాష్ట్ర కన్వీనర్ సుభాష్ చందర్ తెలిపారు. సంగారెడ్డిలోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి రవి, ప్రముఖ్, జగన్ కోశాధికారి వీరేశం పాల్గొన్నారు.

జాబ్‌కార్డు వారంలో జారీ చేయాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఉపాధి పనులకు కొత్త జాబ్ కార్డుల కోసం అర్హులు దరఖాస్తు చేసుకుంటే వారంలోగా జారీ చేయాలని స్టేట్ రిసోర్స్ పర్సన్ శ్రీకాంత్ అన్నారు. మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో గురువారం 2022–23 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ నివేదికపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతీనెల నాలుగో శుక్రవారం ఉపాధి పనులపై గ్రామ సభ నిర్వహించాలన్నారు. పని జరిగే ప్రదేశాలను ఏపీఓ, ఎంపీడీఓలు తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, కార్యదర్శి దుర్గ, ఫీల్డ్ అసిస్టెంట్ మాన్‌సింగ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చలి తీవ్రత నుంచి నారుమళ్లను రక్షించుకోవాలి

కొల్చారం(నర్సాపూర్): చలి తీవ్రత నుంచి వరి నారుమళ్లను రైతులు రక్షించుకోవాలని ఏఈఓ ప్రతిభ అన్నారు. గురువారం మండలంలోని పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్ గ్రామాల రైతుల పొలాల్లోని నారుమళ్లను పరిశీలించారు. నారుమళ్ల రక్షణకు కార్బండిజం, మంకోజెబ్ మందులను 2.5గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.

శిక్షణ తరగతులకు ఎంపిక

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి గోమారం గ్రామంలో జనవరి 4న నిరుద్యోగ యువతకు శిక్షణ తరగతుల ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రథమ్ సంస్థ కో ఆర్డినేటర్ రసూల్ గురువారం తెలిపారు. ఈ శిక్షణకు 18 నుంచి 35 ఏళ్ల లోపు నిరుద్యోగ యువతీ యువకులకు అర్హులన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.

బకాయిలు విడుదల చేయండి

సంగారెడ్డి అర్బన్: ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్ పెంచాలని కోరారు. సంక్షేమ వసతిగృహ విద్యార్థులకు మెస్ కాస్మొటిక్ చార్జీలను పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.7,792 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వికాస్, గోపాల్, చరణ్ పాల్గొన్నారు.

జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని కోరుతూ అజ్జమర్రి గ్రామ సర్పంచ్ పరశురాంరెడ్డి, నిరుద్యోగులు ఎంపీడీఓ శశిప్రభకు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామంలో గురువారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ పరిశీలనకు వచ్చిన ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరశురాంరెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లాను రాజన్న సిరిసిల్ల జోన్‌లో విలీనం చేస్తే నిరుద్యోగులు, ఉద్యోగులకు తీవ్ర నష్టం జరిగిందని, మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ కలిపి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): మెదక్‌ను చార్మినార్ జోన్ కలపాలని కోరుతూ గురువారం మిన్‌పూర్‌లో జరిగిన గ్రామసభలో యువకులు మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. వెనుకబడిన మెదక్ జిల్లాను రాజన్న సిరిసిల్లాలో విలీనం చేయడంవల్ల నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతారన్నారన్నారు.



బీబీ పాటిల్‌కు సన్మానిస్తున్న పీఠాధిపతులు

ఎంపీ బీబీ పాటిల్‌కు సన్మానం

ఝరాసంగం(జహీరాబాద్): జిల్లాలో ఆధ్యాత్మిక క్షేత్రంగా బాసిల్లుతున్న బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో కొనసాగుతున్న దత్తాత్రేయ మహోత్సవాల్లో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ పాల్గొన్నారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన పార్వతీపరమేశ్వరుల కల్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ ఘనంగా సన్మానించారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

హత్నూర(సంగారెడ్డి): కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుజాత అన్నారు. హత్నూర మండలం కొన్యాల గ్రామంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేశం, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాము, నాయకులు నారాయణ, చంద్రయ్య పాల్గొన్నారు.

మునిపల్లి(అందోల్): కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చీలపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్‌కుమార్ జెండా ఆవిష్కరణ మాజీ జెడ్పీటీసీ పెంటయ్య, మాజీ ఎంపీటీసీలు సుధాకర్‌రెడ్డి, వెంకట్ రాములు, మనోహర్ యాదవ్, తాటిపల్లి సర్పంచ్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ విఠల్‌రెడ్డి, పెద్దచల్మెడ వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ దుర్గయ్య పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని బస్టాండ్ సమీపంలో పటాన్‌చెరు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు మదాస్ శేఖర్, యువరాజ్ మోరే, న్యాయవాది రంగారావు, హమీద్‌పాషా ,ఆసిఫ్, ఇబ్రహీం పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాజు పాల్గొన్నారు. గుమ్మడిదల మండలంలోని కొత్తపల్లిగ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను జరుపుకున్నారు.



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సుజాత